మగువ మనసు

చేతిలోని వసుపురంగు శుభలేఖ వంక విస్పారిత నేత్రాలతో చూస్తూ ఆశ్చర్యంగా "నాన్నా! ఇది నిజమేనా?" అని అడిగింది.

"బాగుందమ్మా నీ ప్రశ్న! శుభలేఖే గాదు. మీ పెద నాన్న దగ్గరనుంచి ఉత్తరంకూడా వచ్చింది. పెళ్ళికిముందే రమ్మని! ఏవమ్మా అలాగయ్యావు? గోపీ చాలా మంచివాడమ్మా! ఆఖరికి యామిని తెలివైన నిర్ణయానికొచ్చింది సుఖపడుతుంది. -ప్చ్....మీ అత్తయ్యే వుంటే ఎంత సంతోషించేదో!" సంతోషంగా చెప్పుకుపోతున్న తండ్రివైపు అదోలా చూసి తన గదిలోకి వెళ్ళిపోయింది సుధ.

కూతురి ప్రవర్తన అర్థం కాక.... "ఏమిటో ఈ కాలపు పిల్లలు!" అనుకున్నారు వెంకట్రామయ్యగారు.

* * *

"చెప్పి చేసి నన్నావుకాదు నువ్వురాలేదని యామిని కళ్ళనీళ్ళపర్యంతం అయ్యింది. ఇంటవున్న బుద్ధులేగా ఎక్కడికి పోతాయి? పెద్దబ్బాకి తోడుగా తయారవుతున్నావులే మొండితనానికి" శారదమ్మ బండి దిగుతూనే కూతుర్ని పొంధింపు ప్రారంభించింది. వాళ్ళకేం తెలుసు మధ మనసులోని బాధ. రాఘవమూర్తి యామినిని ప్రణయ దేవతగా ఆరాధిస్తున్నాడు. అతని ప్రేమని వర్ణించినట్లే యామిని అతనితో చనువుగా మసిలేది. అతనంటే అభిమానం. గౌరవం చూపించేది. అలాంటిదీ సంగతి తెలిసి రాఘవమూర్తి ఎలా మారతాడు! ఎంత బాధపడతాడు! రేపటను కనిపించి ఈ విషయం ఎత్తితే తనేం మాట్లాడగలదు? తనింకా కాలేజీలో అతని ముఖం చూడగలదా? సుధ కోపానికి కారణం తల్లి తండ్రులకి తెలియకపోయినా యామినికి తెలుసు.

తల్లి పొధింపులూ తండ్రి కబుర్లూ ఇవన్నీ వినలేనన్నట్టుగా సుధ చెప్పులు తొడుక్కుని,

"రేపటా కాంత వాళ్ళింటి కెళ్ళి వస్తానమ్మా .... అంటూ బయలుదేరి వాకిట్లో కొచ్చేసరికి పోస్టుమెన్ ఒక వైపు కవరొకటి అందించాడు. గబగబా అడ్రస్ రాసిన రాతచూసి—

"ఓ....! ఏదో సంజాయిషీ రాసిం పక్షమాట....బి....వ....తెలిసి ఇందు కైనా ఉపయోగించదూ!" అని కసిగా తనలో తనే అనుకుంది. "పాపం యీ సంగతి విన్నప్పటినుంచి రాఘవ్ పిచ్చి పాడిలా తయారయ్యాడు. అసలిన్ని ఎలా ఓదార్చాలో కూడా బోధ పడటం లేదు." అని ఆలోచిస్తూనే సుధ ఆ కవరు తలిలో పట్టుకుని టాంక్ బండ్ వైపు నడిచింది....

"యామినీ సుధా!"

"నా మీద చాలా కోపముచ్చిందను కున్నాను. అందుకు నువ్వు రాకపోవడం సహజం. మనను చాలా చిత్రమైనవి సుధా! అది ఎవర్ని ఎప్పుడు ఏ [illegible] ఎలా చెప్పలేం. గోపీ [illegible] ఎప్పుడూ ఆలోచించి చేస్తాడు. నా మీద నాకు విపరీతమైన అభిమానం లేదనే అనుకునేదాన్ని. నామీద కెక్కడో ఇండి ఆగగానే చప్పున నా జ్ఞాపకం గుర్తుకొచ్చాడు. యీపాటి వెలుపులికి ఇంటికొస్తున్నప్పుడు నాని చూడాలని పించింది. అంతే! దిగాను. నా దగ్గర కెళ్ళి వస్తానంటే నాన్న మండి పడతారనే తెలుసు. అయినా ధైర్యంగా బండి దిగి పోయాను. రెండెండ్లబండిలో ఆ గతుకుల రోడ్డుమీద ఒళ్ళు హూనం అవుతుంటే నన్ను నేనే తిట్టుకుంటూ ఎలాగో అవస్థపడి అత్తయ్యగారింటికి చేరాను. నే వెళ్ళేసరికి చీకటి పడింది. ఆ వూరికికూడా కరెంటుంది. ఆవురాతన భవంతి లైట్లతో కాంతిగా ప్రకాశిస్తోంది. కాని ఎక్కడా మనుషులున్న అరికిలేనా వినిపించక భయం భయంగా లోపల అడుగుపెట్టాను.

హాల్లో మామయ్య భగవద్గీతపఠిలో వుంచుకు కనిపించారు. నా అడుగుల శబ్దానికి తలెత్తి చూసి కళ్ళజోడు సరిచేసుకు "ఎవరూ?" అని అడిగినప్పుడు నాగుండెలు గుబగుబ లాడినయి. నే పెరిగింది మామయ్య గుండెలమీద. అలాంటిది మామయ్య నన్ను గుర్తించలేదంటే నా వేరం ఏమిటో అప్పుడు గాని అర్థంకాలేదు. చిన్నప్పుడు ఒకరోజు తోటలో నేరేడు పళ్ళు ఏరు కోవటం కాడబావ నేనూ పోట్లాడుకున్నాం. నేను ఎక్కువగా ఏరుకున్నానని కోపంతో బావ నన్ను కొట్టాడు. సాయంత్రం మామయ్య పొలంనుంచీ వస్తూ నా చెంపలమీద ఎర్రటిగుర్తులు చూసి—

"బావ కొట్టాడామ్మా?" అంటూ దగ్గరకి తీసుకుని ఏదో చెప్పబోయిన బావని బాచి నాలుగు దెబ్బలు కొట్టారు. అత్తయ్యొచ్చి అడ్డుపడకపోతే ఇంకా కొట్టే వారేమో. తర్వాత అత్తయ్య అంది. "దాన్ని మరీగారాబం చేసి పాడు చేయడమే కాక దాన్ని వెనకేసుకొచ్చి వాణ్ణి చావగొడుతున్నారు. పరాయి పిల్ల అదంటే అంత ముద్దేమిటి మీకు."....మామయ్య నన్ను ముద్దు లాడి. "ఎంత పిచ్చిదాని వేనువ్వు! యీ తల్లి మనింటి రాణి. ఇది ఇంకొకరిపిల్ల ఏమిటే". అన్నారు... అలాంటి మామయ్య ప్రేమకి దూరం అయి వయసు తెచ్చిన పెద్దరికం మరింతదూరం చేసినందుకు బాధపడుతూ.

"నేను మామయ్యా యామినిని!" అన్నాను నిగ్గువడుతూ. మామయ్య కాస్త ఆశ్చర్యపడ్డట్టూ చూసి. "చాలా పెద్దదాని వయ్యావమ్మా ఇదేనా రావటం? లోపలెళ్ళండి మీ బావవుంటాడమ్మా....అని మళ్ళీ ఆయన పుస్తకం లోకి ఆయన వెళ్ళిపోయారు. ఆయన ఆ నిర్లిప్తత నన్ను వెక్కిరించినట్టుగా వుందనిపించినా తడబడ్డాను. అంత ప్రేమించిన మామయ్యే అలా ప్రవర్తించినప్పుడు బావింకెంతచులకన చేస్తాడోననే భయ సంకోచాలతోనే లోనికెళ్ళాను.

పనిపాగులబాళ్లు కళ్ళింతింత చేసుకు చూస్తుండగానే పెరట్లోకి వెళ్ళాను పేపరెట్టుకింద మంచంమీద పడుకుని అనంతాకాశంలోకి చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్న బావని చూడగానే కళ్ళల్లో నీళ్లు నిలిచాయి. చిన్నతనంలో ఏనాడూ బావ తడబడకూడా నిశ్శబ్దంగా ఉండగలిగేవాడు కాదు ఎప్పుడో ఏదో ఒక చిలిపితనం అల్లరిమాటలతో ఆందర్నీ నవ్విస్తూ గలగలాడుతుండే బావని అలా నిర్జీవంగా చూడగానే బాధతో మనసు విలవిల్లాడింది నేను భారంగా నిట్టూర్చాను. బావ పక్కకి తిరిగి నన్ను చూసి—

"ఎవరుయామినా. కలా నిజమా!" బావ ముఖంలో ఓ మెరుపు మెరిసింది. కళ్లు తడి తళతళలాడినయి.

"నిజంగా అంత ఆశ్చర్యంగా ఉందా బావా నా రాక" అన్నాను-విచారంగా

"ఆకాశంలో చందమామ దిగిరావటం ఆశ్చర్యం కాదా మరి!" అన్నాడు

ఎస్. సీతాదేవి

చటుక్కున నాకు చిన్నాటి సంఘటన గుర్తుకొచ్చింది.

ఆదే పేపరెట్టుదగ్గర చిన్నతనంలో బావని వేళాకోళగా అడిగాను. ఓసారి పచ్చి జామకాయలు జోరుమీదుండా పోనుకు బావ పేపరెట్టెక్కాడు. చిటారు కొమ్మన కూచుని జామకాయలుతింటూ నన్ను పూరించటం ప్రారంభించాడు. ఎంతవస్తవడ్డా బావ కూచుకున్న కొమ్మమీదికి ఎక్కలేక నేను ఏడ్పు ప్రారంభించాను. బావ గబగబా దెట్టు దిగివచ్చి నా కళ్ళ నీళ్లు తన చొక్కాతో తుడిచి జామకాయలు పెట్టి ఇంకా ఎక్కిళ్లు పెడుతుంటే "ఇంకా ఏడుస్తావా?" అన్నాడు బ్రతిమాలుతూ....

"హు... హు ఏడవను. ఆకాశంలో చందమామలా నువ్వు దిగి నా దగ్గరకే వచ్చావుగా!" అన్నాను. బావ నన్ను ముద్దుపెట్టుకుని "నువ్వెప్పుడూ ఏడవవద్దు యామీ. నీ కేది కావాలన్నా నే తెచ్చిస్తానుగా" అన్నాడు ప్రేమగా.

అమాయకమైన వచికతనం అంత అనందంగా గడిచిపోయిందా ఇంట్లో నాకు, తర్వాత చదువు సంధ్య లేకుండా పాడయిపోతున్నామని నాన్న నన్నూ, బావని కూడా అక్కడి నుంచి తీసుకొచ్చారు. మరు వంతత్సరమే విరిత్తయ్యని బలితీసుకుంది. అప్పుడు నాన్న తను చేసే వ్యాపారంలో మామయ్యని భాగంకలిపి మాదగ్గరే వుండు మన్నారట. మామయ్య అందుకు ఒప్పుకోలేదనే కోపంతో బావని వాళ్ళ ఊరు పంపేశారు మీ తిప్పలు మీరే పడండని. ఆ కోపం కాపాలు పెరిగి రాకపోకలు తగ్గిపోయినవి. తర్వాత విషయాలన్నీ నీకే తెలుసుగా. బావ మాటతో నాకన్నీళ్లు జలజలారాలినయి. బావ ఆశ్చర్యంగా నావంక చూసి- "యామీ ఏడుస్తున్నావా?" ఆ గొంతులో ఎంత అభిమానం. నాకే తెలియని ఆవేశంతో బావ రెండుచేతులూ తీసుకొని ముఖాన కప్పుకుని మనసులో భారం తగ్గేవరకూ ఏడ్చాను. బావకూడ స్థబ్దుడిలా వుండిపోయాడు. అలాగే రాలాసేపటికి- "ఇంత మమత ఇన్ని రోజులనుంచి ఎక్కడ దాచుకున్నావు యామీ?" నా ముఖాన్ని గుండెలమీదకి తీసుకు లాలించే బావకేం జవాబివ్వను? ఒకరి వెనక ఒకరనడిచిలోపలకువెళ్లాం. మమ్మల్ని అలా చూసిన మామయ్య ముఖంలో కనిపించిన సంతోషాన్ని నీకెలా వర్ణించి రాయను? అది మాటలకి అందేది కాదు. అనుభూతిని పొందినప్పుడే అర్థం అవుతుంది. ఆ రాత్రి కంటికి నిద్రలేదు. అత్తయ్యా మామయ్యల ప్రేమని బావతో పాటు నేనూ పంచుకున్నాను ఒకనాడు ఆ యింటి అధికారిణి నేనే అనే భావనతో ఆ ఇంట్లో సర్వహక్కులతో పెరిగాను.

అలాంటిదా ఇంటిలో ఆ పూట వరాయి దానిగా చూడటానికి వెళ్లాలనుకునే భరించలేని వ్యథ అనిపించింది. నా స్వార్థం నన్ను వెక్కిరించింది.

తెల్లవారింది. నిద్రలేని కళ్లుమంట పుడుతుంటే బలవంతంగా లేచి దొడ్లోకి వెళ్ళాను. అదే పేపరెట్టుకింది బావ ముడుచుకు పడుకున్నాడు. మామయ్య పెరట్లో బావిదగ్గర స్నానం చేస్తున్నారు. పాలేళ్లు ఎవరి పనులు వాళ్లుయాంత్రికంగాచేసుకుపోతున్నారు. ఎటు చూసినా భయంకరమైన నిశ్శబ్దం. శూన్యత్వంనిండివుందా ఇంట్లో వనిపించింది.

బావదగ్గరకి వెళ్ళి "బావా".... పిలిచాను.

బావ కంగారుగా లేచి .... "అరె యామీ నువ్వు చాలా తొందరగా నిద్ర లేచావే?" అన్నాడు బావ కళ్లు ఎర్రగా ఉన్నయి. ముఖంకూడా పీక్కుపోయిందనిపించింది.

"అలా ఉన్నావేం బావా?" అన్నాను

"ఎలా ఉన్నాను? రాత్రి సరిగా నిద్ర పట్టలేదు యామీ. "సరేగాని కాఫీ కాగావా లేదా ఇంకా?. ఏమిటో యామీ అమ్మలేని యీ ఇల్లు రోజురోజుకి పాడు బడిన సత్రంలా తయారవుతోందిప్చ్..." అన్నాడు ఎంతో బాధగా.

"పోనీ బావా నువ్వు పెళ్ళిచేసుకో గూడదూ? అనా లోచితంగా నే అన్నాను."

బావ విషాదంగా నవ్వి "నాలాంటి దౌర్భాగ్యుడికి పిల్ల నెవరిస్తారు యామీ? నేనుచేసుకోవాలన్న పిల్ల దొరికాలిగా?" అన్నాడు తమాషాగా.

'లోకంలో పిల్లలే కరువయ్యారా?'.. అన్నాను కోపంగా బావకేం తక్కువ పిల్ల దొరక్కపోవటానికని.

"లోకంలో చాలా మంది తల్లులున్నారు యామీ. వారంతా నాకు అమ్మలవుతారా? అలాగే లోకంలో ఉన్న పిల్లలు నే కోడేవారవుతారా? సరేగాని రా కాఫీ [illegible] స్నానంచేసి అలా తోటవైపు వెళ్ళి వద్దాము" అన్నాడు మాట మార్చి.

బావమాట నాకు గుండెల్లో తగిలింది అయితే బావ నన్నే మనసులో ఉంచుకుని అలా అన్నాడా లేక ఇంకెవరి నయినా ప్రేమించివిఫలుడయ్యాడా అనే సంశయం కొంత ఊరటని కలిగించినా అసలు బావ మనసేమిటో ఆ ఇంటి పరిస్థితేమిటో తెలుసుకోవాలనిపించింది తర్వాత ఇవ్వాళ రేపు అనుకుంటూ వారం రోజులుండి పోయాను అక్కడే బావకి డిగ్రీ లేదుకాని బావలోని సంస్కారం ఉన్నతమైన అతని భావాలు జీవితంపట్ల అతనికున్న నిర్దిష్టాభిప్రాయాలు నన్ను విభ్రాంతి పరిచినయి. స్కూల్ ఫైనల్ అయి కూడా పాస్ కాలేని బావకింత విజ్ఞానం సంస్కారం ఎలా వచ్చిందా అని నాలో నేను చాలా ఆశ్చర్యపోయాను బావతో కలిసి తోటల్లో చేలల్లో తిరిగాను. సినిమా కెళ్ళాను. షికారు చేశాను. కాని బావ ప్రవర్తనలో కాని మాటలలో కానిఒక్క అసభ్యకరమైన సంఘటనగాని మాట కాని విన్పించలేదు పొలంలో కూలీలు చేతులు జోడిస్తారు బావని చూసి. ఇంట్లో వీధిలో ఎక్కడచూసినా బావ పట్ల అందరికీ అభిమానమూ ఆప్యాయతే. ఎవరితో మాటాడినా బావ ఎంత మధురంగా మృదువుగా మాటాడగలడో? ఇలా ఎన్నని రాయను? బావ ఊహే జీవికాదు. వాస్తవిక వాది. అతనితో జీవితం వంచుకునే స్త్రీ అదృష్టవంతురాలనుకున్నాను. ఆ వారం రోజుల్లో ఆ మాట వమదహార్లయినా అనుకుని వుంటాను. నన్ను ట్రైన్ ఎక్కించటానికి బావవచ్చాడు స్టేషన్ బండిలో కూచున్న దిగులుగా ఉన్న బావ ముఖంచేసి.

"ఎన్నాళ్ళిలా ఆ ఇంటిని శూన్యంగా వుంచుతావు బావా? అన్నాను విషాద మధురగ్రా నవ్వి.

"నా చిన్నబాటి నెచ్చెలి నాగృహలక్ష్మి అయి నాపాలిగా మరి"అన్నాడు అంత మృదువుగా మన్నితంగామాటాడగల బావ.

"అంత నమ్మకమేమిటో ఆనెచ్చెలి మీద!" అన్నాను హాస్యంగా. "నమ్మకమే, మరి అది నా ఆత్మవిశ్వాసం. "గంభీరంగా అన్నాడు. జన్మనిచ్చిన అత్తయ్య ఒడిలోనే మమతనీ ఉన్నత సంస్కారాన్ని నేర్చుకున్నాడా బావ అనిపించింది. అంతే ఇంటికొచ్చాను. నాన్న నెంగతి తెలుసుగా మండిపడ్డారు. "నువ్వు నా ఇంట్లోనే వనికిరావు" అన్నారు. నేను కిమ్మనలేదు. అమ్మ నా పక్షమే అయినా నాన్న మాటకి ఎదురు చెప్పటం అంటే పులి బోనులోకి జారపడటమేననే విషయం తెలిసిందేగా మరి. చాటున అనేది "ఎంత యీయన గారు ఆస్తి పాస్తులు సంపాదిస్తుంటే మాత్రం అందరూ యీయనకి వంగి దణ్ణాలు పెట్టాలా ఏం? వాళ్ళకేం ఖర్మ మన పంచనపడి వుండను? వాళ్ళకున్న డేదో వాళ్ళకుంది. కలోగంజో తాగి వాళ్ళ ఇంట్లో వాళ్ళుంటారుగాని చెట్టూ చేలూ అమ్మి యీయనగారి వళ్ళోపోసి యీయన కూటికోసం పడుంటారా ఏం? అప్పటికిగాని అసలు మామయ్యాబావా అంటే నాన్న కెందుకింత కష్టమో బోధ పడలేదు నాకు. అయినా నాన్నకి మాత్రం ఎందుకంత స్వార్థం? ఏమిటో అర్థంలేని మొండితనంగాని. నాన్న రోజు కొకసారి మామయ్యా బావల్ని దుయ్యబడుతుంటే నాకు రోజుకి కొన్నివందల సార్లు బావ అందమైన ముఖం మధురమైన అతని సంభాషణ గుర్తు కొచ్చేది. బావని చూసే వరకూ నా మనసుకి అసలు ప్రేమించటమంటే ఏమిటో తెలియదనుకుంటాను. రాఘవమూర్తంటే చాలా గౌరవం అభిమానమేకాని బావలా నా మనసంతా అతనే అనే అభిప్రాయం ఏనాడూ కలగలేదు. అంతన్ని చూసినప్పుడుగాని అతనితో మాట్లాడేటప్పుడుగాని నాకో రకమైన భావనాకలిగేదికాదు. అతను ఓ స్నేహితుడిగానే అనిపించేవాడు. అతని మాటలకి నామనసు పులకించేది కాదు. కాని అతనంటేనూ అభిమానమే. బహుశా అది ఓ సన్నిహితుడూ ప్రియ మిత్రుడూ అనే భావంతోనే కావచ్చు. నాలుగు సంవత్సరాల అతని పరిచయంలో నేనేనాడూ అతని మాటకోసం విలవిల్లాడలేదు. నాలుగురోజుల సాన్నిహిత్యంతోనే బావ నా ప్రతి అణువులోనూ నిండిపోయాడు. నెలరోజులు తల వగలకొట్టుకుని ఆలోచించాను. బావ ఆకర్షణలో పడి అతన్ని చేసుకుంటే చదువులో బావ నాకంటే తక్కువనే భావం రాకుండా జీవితమంతా గడవగలనా? అంత హృదయనైర్మల్యం నాకుందా? అని. బావ సంస్కారం అసలు నన్నలా ఆలోచించే అవకాశం కల్పిస్తుందా? బావ తలపే వలపని బావ మాట ఓ పులకింపుగా పరవసించే మనసులో ఇంకో వ్యక్తికి చోటు దొరకదని తోచింది. నెమ్మదిగా నా కోర్కెని అమ్మకి చెప్పాను అమ్మ నన్ను గుండెల కదుముకుని—"ఎంత చదువుకున్నా ఈ మమతలే మనిషి మానవత్వానికి ప్రతిబింబాలమ్మా. డబ్బు తప్ప రెండోది అక్కరలేని మీ నాన్నగారి కివన్నీ అవసరం లేదు కాని ప్రతి మనిషికి మనసు కలిసిన తోడు కావాలమ్మా." అమ్మ మాటల్లో ఎంతో వ్యథ, అమ్మ కన్నతల్లే కాదు. నా మంచిచెడుల్లో స్నేహితురాల్లా సలహా లిస్తుంది, నాన్న యీ మాటనిని చిదులు తొక్కారు "ఆస్తి దమ్మిడీ ఇవ్వను" అన్నారు. "కోటీశ్వరుణ్ణి తీసుకొచ్చి నీ పొదాలముందు పడవేస్తాను. ఆ బిచ్చగాడే కావాలా?" అన్నారు. ఓ ఒకటేమిటి లక్ష అన్నారు. "చదువు సంధ్యాలేని ఆ గాడిదే దొరికాడా?" అని ఆఖరి అస్త్రం ఉపయోగించారు. "బాబ్బా చేతులూ కట్టి ఎవరికో ఒకరికి ముడిపెట్టేస్తాన "అని బెదిరించారు. బావ నన్ను వైలెటి ంచి నప్పుడు అన్న "ఆత్మ విశ్వాసం" అనే మాటలు నన్ను పట్టుదలతో నిలబెట్టింది

ఆస్తిపాస్తుల కోసం మనసునీ ప్రేమనీ అమ్ముకోలేననిపించింది

తగించి బావకి ఉత్తరం రాశానుపరిస్థితులన్నీ వివరించి.

"పం చెయ్యిమంటావు" అని బావ జవాబిస్తూ—

"యామీ నీ కోసం జీవితమంతా నిరీక్షిస్తాను కాని ధర్మ విరుద్ధంగా ప్రవర్తించామనే మాట పెద్దలతో ఎందుకనిపించుకోవాలి. మామయ్య ఆశీర్వదించే వరకూ ఆగలే ఎదురుచూద్దాం అమ్మ మాట వృథాకాదు. ఆమె నాకు కల్గించిన ఆశ భ్రమకాదు ఆ నమ్మకం నాకుంది. మామయ్యతో పేచీ పడకుండా యీ రెండు సంవత్సరాల చదువూ పూర్తిచెయ్యి ఆతర్వాత ఆలోచిద్దాము"....ఇది ఎవరు చూడకూడదనుకున్నానో వాళ్ళకే చూపించింది అమ్మ ఆ ఉత్తరం చూసి నాన్న ఏదో అనబోతే అమ్మ అందట... "ఇంతకంటే బుద్ధి మంతుడూ విజ్ఞతకల అల్లుణ్ణి తీసుకురాగలరా మీరు? అదే ఇంకొకరయితే లేచిరా ఏ రిజిస్టరాఫీసులోనో పెళ్ళిచేసుకుందాం అనేవారు. మన పెద్దరికం మీద గౌరవముంచిన పిడ్డలపట్ల కర్తవ్యం మనం నిర్వర్తించుకుంటే వారికి మనకీ కూడా మంచిది" అన్న అమ్మమాటలకే నాన్న అమ్మ మీద చెయ్యి చేసుకోన్నారు. నాన్న శౌర్యం ఎటువంటిదో బోధపడింది. నేం చెయ్యాలో పాలుపోని నేను నాన్న ఎదటపడటం ఆయనతో పలకటం మానివేశాను అలా బావాపు రెండు వారాలు గడిచాక, నాన్న తనంతట తనుగానే నన్నుపిలిచి....

"యామినీ నువ్వు గోపీనే చేసుకోదలచినట్లయితే నా ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వను. నాని బాధ్యత తీర్చుకోవటం కోసం లోకంకోసం వాడితోనీ వివాహం జరిపించేస్తాను. నాతో ఏ మాత్రం సంబంధ బాంధవ్యాలు వుండవు. ఆమీదట నీకు. ఏదో నిశ్చయించుకో" అన్నారు. గంభీరంగా.

నాన్న మాటలకి ఆయన ముఖంలో ప్రతిఫలించిన కఠినత్వానికి చలించిపోయిన నన్ను అమ్మ ఓదార్చింది.

"నిన్ను గోపీ పోషించుకోగలడు లేమ్మా. ఆస్తికోసం జీవితాంతం కలసి జీవించవలసిన వ్యక్తిని కోరుకున్నవాడిని బాధని ఆత్మవంచనచేసుకోవటం దేనికి? మనిషి ఆస్తితోనే సుఖపడలేడు. ఆస్తి కన్నా మించినది మానవత్వం అనురాగం" అన్న సలహా నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది.

అమ్మ వెళ్ళి మామయ్యతో మాట్లాడి వచ్చింది. ఇంకేముంది, పురుషత్వమే నిండిన బావపురుషోత్తముడే అయ్యాడు. కల్యాణమంటపంలో....సుధా ఇప్పుడు చెప్పు నేను రాఘవమూర్తిని వంచన చేశాననే అంటావా? రాఘవమూర్తి స్నేహపాత్రుడు గౌరవించదగిన వ్యక్తి కాని నా మనసు పులకింప చెయ్యగలవాడు కాదు. అతను ఊహల్లో జీవించే కవి. స్త్రీని ఆరాధించే ఔన్నత్యమున్న మహోన్నత వ్యక్తిత్వముంది. దేవిగా ఆరాధింపబడటం కన్నా స్త్రీగా పురుషుడితోకలని సహభాగినిగా జీవించటంలోనే ఆడది ఆనందం పొందగలదు. నేను రాఘవమూర్తి కళా హృదయంలోని ఆరాధనాభావం వల్ల తృప్తి పొందలేను. అందుకనే అతనికి భార్యగా నే తగను నేను అచ్చం స్త్రీగా జీవించాలని కాంక్షించే వ్యక్తిని రాగాతీతాలకి అతీతంగా ఆలోచించలేను. నీ వనుకోవచ్చు. ఇలా ఆలోచించే దానివి రాఘవమూర్తితో అంత సన్నిహితంగా వుండి అతనికి ప్రోత్సాహం ఎందుకు కలిగించావని. అతనిలోని నిర్మలత్వం, సహృదయతా ఎవరికైనా అతనికి దగ్గరచేస్తుంది. నేనూ అతని మంచితనంవల్లే అతనికి చేరువయ్యాను. అంతేకాని బావ సాన్నిహిత్యంలోకలిగిన స్పందనా పులకింపు ఏనాడూ నా మనసుని స్పర్శించలేదు అతని సాన్నిధ్యంలో.

రాఘవమూర్తిని ఎందుకు బాధపెట్టానో అర్థం చేసుకోటానికి ప్రయత్నించు సుధా... మనసు చిత్రమైనది దాని కోర్కెలూ అంతే అదిగో బావపొలం నుంచి వచ్చేస్తున్నాడు....సుధా వివాహమై యీ ఇంటికి వచ్చి వారం రోజులు కూడా కాలేదు యీ ఇల్లూ యీ పరిసరాలు యీ మనుషుల్ని ఏ జన్మలోనో పోగొట్టుకుని మళ్ళీ యీ జన్మలో పొందానా లేకపోతే ఇంతటి అత్మీయుల్ని ఎలా మర్చిపోయానసే విభ్రాంతి కలుగుతుంది. ఇప్పుడు బావ చిలిపి కళ్లు ఎన్నివందల కథలు చెపుతయో ఎలా రాయను పెళ్ళికి రాలేకపోయావు నాన్న లాగా చెలి పెయ్యక ఓసారి వచ్చి పెళ్ళు బావ సహాచర్యంలో నా జీవితం బ్యూటిఫుల్ ప్రభావిస్తుందనే నమ్మకంతో ఈ మధుర జీవితంలోకి ప్రవేశించాను. అన్నిటినీ కాలమే నిర్ణయించాలి. వస్తావుగదు నీ రాకకోసం ఎదురుచూస్తుంటాను బావ, కూడా మరిమరి రమ్మని రాయమన్నారు రాఘవ్‌ని కూడా రమ్మని రాశాను. నా ఆహ్వానాన్ని కాదనడనే నమ్మక ముంది రాఘవ స్నేహపాత్రుడు.

ఇట్లు
యామిని

పడవలేకపోయింది కోపంగా అనుకోబోయిన సుధ అంత చటుక్కున ఆగిపోయి ఆలోచనలో పడింది

లాలసా భరితమైన జీవన మధుకలశంలోని మధువు ఎవరిపై వర్షించి ఎవరిని .లా పులకింప చేస్తుందో నిజమే మరియామిని తన మనసుకి వచ్చిన గోపీని ఎన్నుకుంది ప్రేమించానానే భ్రమతో రాఘవ మూర్తినివంచించలేదు. తన మనసునీ వంచించుకోలేదు చిన్నాటి చెలిమిలో తాను పొందిన ప్రేమనీ అనుభూతినీ మర్చిపోలేని యామిని నాగరికతా వ్యామోహంలో పడి చదువునీ సంస్కారాన్ని ఎంత పెంపొంది చుకున్నా పల్లెటూరి వాడు తన కన్నా తక్కువ చదువున్న వాడూ అయినా బావనే చేసుకోవటంలో దాని మనసులో అతని పట్ల ఉన్న ప్రేమా మమతా ఎంతటి దృఢమైనదో అర్థంచేసుకునే యీ పెళ్ళి చేసుకుంది. పోనీ కోరిన చెలికాడినే చేసుకుని సుఖపడాలనుకొన్న దాన్ని ద్వేషించటం దేనికి?

అదన్నట్టు మనసు చిత్రమైనదే ఆ మనసులోని మధుర భావాల నాయకుడే వైపునుంచోవచ్చిచదటపడేవరకూ తెలియదా ఊహాలోలోని అనుభూతి అందుకనే పెద్దలంటారు. ప్రపంచంలో అర్థంచేసుకోలేనిది మనువ మనసని తనని జానే అర్థంచేసుకోలేదు కన్నె.తన కోరికేమిటో గుర్తించేసరికి వర్షాలు చేజారిపోవటమే లేక నిస్సహాయ కావటమె జరుగుతుంది. అలాకాకయామినిలా దృఢ మనః ప్రవృత్తి ఎందరికలవడుతుంది? తనురాఘవ్ అంటే ఎందుకింత జాలిపడుతోంది? తన మనసురాఘవ్ సాహాన్ని హిత్యాన్నె దుకంతంగా కోరుతుంది? తను రాఘవ్‌ని ప్రేమించు.... ఛీ....ఛీ.... ఏమిటి ఆలోచనలిలా మువరుతున్నయి. తను సుధా బి.ఎ. అనిపించుకోవాలి ఆతర్వాత ఊహలు వెళ్ళాలి పెళ్ళి యామినీగోపీల మాతన వంపాలాన్ని చూడాలి. గోపీఎలావుంటాడు. రాఘవ్ కన్నా అందంగా తెలివిగా వుంటాడా రాఘవ్ కథలాంత మధురంగా ఉంటయి. రాఘవ్ వువ్వులో చెప్పలేకురుస్తుంది. అరె ఇదేమిటి మళ్ళీ ఇలా కన్నెపిల్ల సుధకళవళపడుతూ మనుమని అదువుచేసుకోలేని ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే గబగబా ఇంటి వైపు నడిచింది.

సుందర దృశ్యంగా వెలుస్తున్న న్యూయార్క్ ప్రపంచ ప్రదర్శనం

న్యూయార్కు 1964-1965 ప్రపంచ ప్రదర్శనం 1939-1940 లో జరిగిన ప్రదేశం లోనే జరుగుతున్నది. ఫ్లషింగ్ మెడో పార్క్‌లో ఒకచదరపు మైలు విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడ్డ ఈపార్కు న్యూయార్కు నగరపు నడిబొడ్డున ఉన్నది. నగరంలో ఎక్కడి నుంచైనా బస్సులు, కార్లు, సబ్వే సబ్వేలు, రైళ్లు నావలు విమానాలు, హెలికాప్టర్లు దేనిమీదనైనా ఇక్కడికి చేరవచ్చు.

పూర్వపు ప్రదర్శనం, ఇప్పటి ప్రదర్శనం ఒకే ప్రదేశంలో జరుగుతున్నా 1939 నుంచి 1934 నాటికి ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది

పురోగమించింది. ఎన్నో మార్పులు వచ్చాయి 1939 లో ఈ ఫ్లషింగ్ మెడో పార్కు నగరపు నడిబొడ్డుగా ఉండేదికాదు రెండవ ప్రపంచ యుద్ధాంతరం భారీ ఎత్తున గృహ నిర్మాణం జరిగి నగరం విస్తారంగా వ్యాప్తి చెందిన మీదట ఈ మార్పు వచ్చింది.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రపంచంలో ఎన్నో మార్పులకు చేర్పులకు కారణమైంది అయుద్ధంవల్ల ఎంతో జననాశనం నగరాల నిర్మూలనం జరిగింది అతర్వాత పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమైంది అప్పటినుంచి ప్రపంచంలో ఎన్నో రాజకీయ సాంఘిక విస్ఫవాలు వచ్చాయి. కళా సాంస్కృతిక సాంకేతిక పరిణామాలు సంభవించాయి పూర్వపు సంత తరువాత. మళ్ళీ ఈ ప్రదర్శన ఏర్పాటు చేసేవరకు వచ్చిన మటువంటి మార్పులన్నీ ఈ సంత లో చూడవచ్చును. క్రిందటిసారి జరిగిన ప్రదర్శనతో కూడా నాకు సంబంధం ఉంది ఈసారి దీని కమిటీకి అధ్యక్షుడుగా ఉన్నాను. అన్ని కథలలాగానే నా ఈ సంబంధానికి కూడా ఒక నాంది ఉంది.

ఈ ఫ్లషింగ్ మెడో గురించి-లేక ఈ

రాబర్ మోజెస్

పార్కు ఉన్న ప్రదేశం గురించి మొదట న్యూయార్కు రాష్ట్రానికి ఆల్ఫ్రెడ్ ఇ స్మిత్ గవర్నరుగానూ, ఫియోరెలో హెచ్ లాగార్డియా న్యూయార్కు నగరపు మేయరుగానూ ఉన్నకాలంలో, నాకు తెలిసింది. అప్పట్లో నేను నగరంలోని పార్కుల నిర్వహణ శాఖ ముఖ్యాధికారిగా ఉండేవాణ్ణి ఇప్పుడు ఫ్లషింగ్ మిడో ఉన్న చోట పూర్వం పెద్ద చెత్తకుప్పలుండేవి దానిని కరోనా చెత్తగుట్టలు అనేవాడు ఆ ప్రక్కన బ్రూక్లిన్ బరోవాసులు పారేసే ఎముకలు, రాళ్ళు. చెత్త అంతా ఈ మైదానంలో పారవేస్తుండేవారు. ఆ చెత్తకుప్పలను తొలగించి అక్కడొక ఉద్యానవనాన్ని నిర్మించాలని అనుకొన్నప్పుడు మొదట ఇది అసాధ్యమేమో అనిపించింది.

ఆ తరువాత, నెడ్ రూజ్వెల్టు (ఈయన ప్రెసిడెంటు ఫ్రాంక్లిన్ రూజ్వెల్టుకి దగ్గర బంధువు), పాడ్జెన్ అనే ఒక బెల్జియన్- తటస్థపడ్డారు. ఇద్దరూ నిరుద్యోగులుగా ఉన్నారు. ఇద్దరూ ఇంజనీర్లు ఇద్దరికి ఫ్రెంచి భాష వచ్చును. వీరిద్దరూ కలిసి ఇక్కడొక ప్రదర్శన జరపాలనే ప్రతిపాదన తెచ్చారు. అక్కడి కరోనా చెత్త కుప్పలను తొలగించటమే వారి పథకం ఉద్దేశ్యం. మేయర్ లాగార్డియా వారిని నావద్దకు పంపారు. ఉద్యానవనమూ. ఉద్యానమార్గము, నిర్మించటానికి ఫ్లషింగ్ మెడో యావత్తూనూ సేకరించటానికి ఇది మంచి అవకాశం. అందుకే నేను వారి ప్రతిపాదనను వెంటనే ఆమోదించాను.

1936లో పని ప్రారంభమైం